" ఎంత గొప్పగా జీవించావో నీ చేతులు చెప్పాలి.. ఎంత గొప్పగా మరణించావో ఇతరులు చెప్పాలి "



మహాత్మా గాంధీ

Truth of News

PRGI Reg No: APTEL/26/A4781

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 02 | సంచిక : 02 | గురువారం, 30 జూలై, 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## కుప్పంలో భువనేశ్వరి ప్రజాదర్బార్

**కుప్పం - సూర్య వాస్తవం:** కుప్పం నియోజకవర్గంలో తన మూడో రోజు పర్యటనను కొనసాగిస్తున్న నారా భువనేశ్వరి బుధవారం కడపల్లిలోని తన నివాసంలో స్థానిక ప్రజలను కలుసుకున్నారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి వినతిని ఓర్పుగా విని సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకునేలా స్థానిక నాయకులకు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా ప్రజలు తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాలు, ఇతర స్థానిక సమస్యలకు సంబంధించిన అర్జీలను భువనేశ్వరికి అందజేశారు. ప్రజలు వివరించిన సమస్యలను శ్రద్ధగా విన్న ఆమె, వాటిని సంబంధిత నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండటం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఈ సందర్భంగా భువనేశ్వరి పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పాలనపై విశ్వాసం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా పరిగణించాలని స్థానిక నాయకులకు సూచించారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని భువనేశ్వరి తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి కొనసాగుతుందని అన్నారు. తనను కలిసిన ప్రతి ఒక్కరి సమస్యను సానుకూలంగా పరిశీలించామని, పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని భువనేశ్వరి హామీ ఇచ్చారు. ప్రజలు ధైర్యంగా తమ సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ప్రజలతో సమావేశం అనంతరం భువనేశ్వరి తన మూడో రోజు

# తైవాన్ పెట్టుబడులకు ఏపీ సిద్ధం

- ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ రంగాలపై దృష్టి
- చంద్రబాబుతో తైవాన్ ప్రతినిధుల భేటీ
- నైపుణ్యాభివృద్ధిపై లోకేశ్‌తో చర్చలు
- పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు కొత్త ఊతం



**అమరావతి- సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. తైవాన్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధి బృందం బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమై పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్య అవకాశాలపై విస్తృతంగా చర్చించింది. డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్‌క్యూ, సీటీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, శాండ్ సన్, జిలీ కన్‌స్ట్రక్షన్స్ తదితర సంస్థల ప్రతినిధులు ఈ బృందంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో అందు బాటులో ఉన్న పారిశ్రామిక వాతావరణం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను ముఖ్యమంత్రి వారికి వివరించారు. ప్రపంచ స్థాయి పోర్టులు, విమానాశ్రయాలు, రహ దారులు, రైల్వే అనుసంధానంతో ఆంధ్రప్రదేశ్ బలమైన పారిశ్రామిక కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఎగుమతి ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు విధానపరమైన స్థిరత్వం, వేగవంతమైన అనుమతులు, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమల విస్తరణకు అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం నిరంతరం కల్పిస్తోందని వెల్లడించారు.

భారత్‌లో ఇప్పటికే తైవాన్ సంస్థలు తయారీ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు విస్తరించే అవకాశాలను పరిశీలిస్తున్నామని ప్రతినిధి బృందం తెలిపింది. సాంకేతికత, తయారీ, పారిశ్రామికాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఈ సమావేశాలు రాష్ట్రంలో విదేశీ పెట్టుబడులకు కొత్త అవకాశాలు తీసుకురానున్నాయని అధికారులు భావిస్తున్నారు.

అనంతరం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన సమావేశంలో మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణపై ప్రధానంగా చర్చించారు. తైవాన్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో ఏపీ యువతను తీర్చిదిద్దేందుకు శిక్షణా కార్యక్రమాలు, ఉన్నత విద్యా భాగస్వామ్యం, సెమీ కండక్టర్లు, ప్రిసిషన్ ఇంజనీరింగ్, పారిశ్రామిక స్వయంచాలకీకరణ వంటి రంగాల్లో ప్రత్యేక శిక్షణ అందించేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రపంచ స్థాయి నైపుణ్య గ్రిడ్ ఏర్పాటు, మాండరిన్ భాషా శిక్షణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ధ్రువీకరణ కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థులు--అధ్యాపకుల పరస్పర మార్పిడి సంయుక్త పరిశోధనలపై కూడా సమావేశంలో చర్చించారు.

ఆంధ్రప్రదేశ్--తైవాన్ మధ్య పారిశ్రామిక, సాంకేతిక సహకారానికి ఈ సమావేశాలు కీలక మైలురాయిగా నిలుస్తాయని, పెట్టుబడులతో పాటు యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# అరుదైన వృక్షానికి నామకరణం

### "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్"గా పేరు ఖరారు
### తూర్పు కనుమల్లో కొత్త వృక్ష జాతి గుర్తింపు
### జీవ వైవిధ్యానికి మరో అరుదైన సంపద
### పరిరక్షణకు ప్రత్యేక చర్యల అవసరం

**అమరావతి- సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా తూర్పు కనుమల్లో కొత్తగా గుర్తించిన అరుదైన వృక్ష జాతికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నామకరణం చేశారు. యూఫోర్బియేసీ కుటుంబానికి చెందిన ఈ కొత్త జాతికి "క్రోటన్ ఉబ్బలమడుగెన్సిస్" అని పేరు ఖరారు చేశారు. ఉబ్బలమడుగు జలపాతం సమీపంలోని కంబకం కొండల ప్రాంతంలో ఈ మొక్క గుర్తించబడటంతో ఆ ప్రాంతానికి గుర్తింపుగా ఈ పేరును నిర్ణయించారు. ఈ అరుదైన మొక్క ఆకుల నుంచి ఆహ్లాదకరమైన సుగంధ పరిమళాలు వెదజల్లడం దీని ప్రత్యేక లక్షణంగా శాస్త్రవేత్తలు తెలిపారు.



ప్రధాన అటవీ సంరక్షణాధికారి పి.వి. చలపతిరావు తన పరిశోధనా బృందంతో కలిసి తూర్పు కనుమల్లో నిర్వహించిన విస్తృత వృక్షశాస్త్ర అధ్యయనాల్లో ఈ కొత్త జాతిని గుర్తించారు. శాస్త్రీయ పరిశోధనల ద్వారా ఇది ఇప్పటికే ఉన్న సమీప సంబంధిత జాతుల కంటే భిన్నమైన లక్షణాలు కలిగి ఉందని నిర్ధారించారు. పరిశోధనల్లో ఈ మొక్క నిర్మాణం, పుష్పించే విధానం, పునరుత్పత్తి లక్షణాలు ఇతర క్రోటన్ జాతులతో పోలిస్తే ప్రత్యేకంగా ఉన్నట్లు వెల్లడైంది. ముఖ్యంగా క్రోటన్ అరోమాటికస్ జాతితో పోల్చినప్పుడు దీనికి ప్రత్యేకమైన శాస్త్రీయ లక్షణాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. ఈ ఆవిష్కరణ తూర్పు కనుమల్లోని జీవ వైవిధ్య సంపదను మరోసారి ప్రపంచానికి పరిచయం చేసినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అత్యంత పరిమిత ప్రాంతంలో మాత్రమే ఈ మొక్క కనిపిస్తుండటం ఆందోళన కలిగించే అంశమని పరిశోధకులు తెలిపారు. సహజ ఆవాసాలు క్రమంగా తగ్గిపోతుండటంతో ఈ జాతి అంతరించిపోయే ప్రమాదంలో ఉందని హెచ్చరించారు. అందువల్ల ఈ అరుదైన వృక్ష జాతిని సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. తూర్పు కనుమల్లో మరిన్ని అరుదైన వృక్ష, జంతు జాతులు ఉండే అవకాశముందని, అందుకోసం మరింత లోతైన శాస్త్రీయ పరిశోధనలు కొనసాగించాల్సిన అవసరం ఉందని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

# రెండేళ్లలో హైడ్రా భారీ చర్యలు

**3,325 ఎకరాల ప్రభుత్వ భూముల పరిరక్షణ**

**చెరువులు, పార్కులు, నాలాల ఆక్రమణల తొలగింపు**

**రాష్ట్రవ్యాప్తంగా కీలక భూకబ్జాలపై ఉక్కుపాదం**

**ప్రజా ఆస్తుల సంరక్షణలో హైడ్రా కీలక చర్యలు**




**హైదరాబాద్ – సూర్య వాస్తవం:** ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, నాలాలు, ప్రజా అవసరాలకు కేటాయించిన స్థలాల పరిరక్షణలో హైడ్రా రెండేళ్ల కాలంలో భారీ స్థాయిలో చర్యలు చేపట్టింది. ఈ కాలంలో మొత్తం 3,325 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విముక్తి చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చినట్లు హైడ్రా వెల్లడించింది. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలపై కఠిన చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. హైడ్రా వివరాల ప్రకారం ప్రభుత్వ భూముల్లో 2,665 ఎకరాలు, చెరువుల్లో 454.11 ఎకరాలు, పార్కుల్లో 90.39 ఎకరాలు, ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూముల్లో 26.31 ఎకరాలు, నాలాల్లో 25.37 ఎకరాలు, రహదారులు, ఫుట్‌పాత్‌లలో 62.18 ఎకరాల ఆక్రమణలను తొలగించింది. ప్రజా ఆస్తుల రక్షణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో 816 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా పరిరక్షించింది. అక్రమంగా ఆక్రమించిన 40 ఎకరాలను స్వాధీనం చేసుకుని భవిష్యత్తులో కబ్జాలకు అవకాశం లేకుండా మొత్తం ప్రాంతానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గాజులరామారంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్‌కు చెందిన సుమారు 300 ఎకరాల భూమిని కూడా ఆక్రమణల నుంచి కాపాడింది. ఈ ప్రాంతంలో అంతర్రాష్ట్ర బస్ టెర్మినల్‌తో పాటు ఇతర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. రంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో 40 ఎకరాల యూఎల్‌సీ భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా, అందులో 10 ఎకరాల్లో సమీకృత ప్రభుత్వ పాఠశాల, కళాశాలలు, వసతి గృహాల నిర్మాణానికి మార్గం సుగమం చేసింది. పీర్జాదిగూడలో సుమారు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని చుట్టుముట్టిన అక్రమ ప్రహరీలను తొలగించి కాలనీలకు రాకపోకలు పునరుద్ధరించింది. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అక్రమ నిర్మాణాలను ఎక్కడా ఉపేక్షించబోమని స్పష్టం చేసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో 106 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా హైడ్రా కాపాడింది. అక్రమ లేఅవుట్లు, ప్రహరీలను తొలగించి మొత్తం ప్రాంతానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. కొండలను పేల్చడం, పర్యావరణానికి నష్టం కలిగించడం, వన్యప్రాణుల ఆవాసాలను దెబ్బతీసిన ఘటనలపై స్థానికుల ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. హైడ్రా చర్యలకు స్థానిక ప్రజలు మద్దతు తెలుపుతూ సంబరాలు నిర్వహించినట్లు వెల్లడించింది. ఇక రంగారెడ్డి జిల్లా బహదూర్‌గూడలో 650 ఎకరాల ప్రభుత్వ భూమిని, రాయదుర్గంలో మరో 84 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి రక్షించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు హైడ్రా పేర్కొంది. ప్రభుత్వ భూములు, ప్రజా ఆస్తుల పరిరక్షణకు భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో చర్యలు కొనసాగిస్తామని, భూకబ్జాలపై రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.





# ఖమ్మంలో అభివృద్ధికి శ్రీకారం

**రూ.7.21 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన**

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ**

**రైతులకు రూ.21 వేల కోట్ల రుణభారం తగ్గించిందన్న మంత్రి**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం**




**ఖమ్మం – సూర్య వాస్తవం:** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రూ.7.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. డాక్యా తండాలో రూ.1.41 కోట్లతో మంగళగూడెం--డాక్యా తండా రహదారి, పల్లెగూడెంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుంచి ఎన్‌ఎస్‌పీ మీదుగా పల్లెగూడెం వరకు నిర్మించనున్న బీటీ రహదారి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9,200 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి 25 లక్షల మంది రైతులపై రూ.21 వేల కోట్ల రుణభారాన్ని తగ్గించామని చెప్పారు. సన్న వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నట్లు వివరించారు. నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లతో కలిపి ఇప్పటికే మొత్తం 7 లక్షల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. మిగిలిన గ్రామాలకు త్వరలోనే రెండో విడత ఇళ్లు మంజూరు చేసి, మూడో, నాలుగో విడతల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గ్రామీణ రహదారులు, తాగునీరు, విద్యాసంస్థలు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ భూక్యా శ్రీనివాస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల పురోగతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

## నాలుగు పారిశ్రామిక

# పార్కులకు ప్రతిపాదనలు

**భవ్య పథకంలో కేంద్రానికి నివేదిక**

**– 500 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పార్కుల ఏర్పాటు**

**ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ పరిశ్రమలకు ప్రాధాన్యం**

**మరో 16 పార్కుల ఏర్పాటుకు కార్యాచరణ**



**హైదరాబాద్ – సూర్య వాస్తవం:** భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) పథకం కింద తెలంగాణలో నాలుగు పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు అధికారులతో పురోగతిని సమీక్షించారు. భవ్య పథకం తొలి దశలో ఏర్పాటు చేయనున్న నాలుగు పారిశ్రామిక పార్కులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను ఈ నెలాఖరులోగా కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని సంజయ్ జాజు తెలిపారు. ఈ పార్కుల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణతో పాటు ఇతర ప్రాథమిక ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర అనుమతులు లభించిన వెంటనే అభివృద్ధి పనులను వేగవంతం చేయనున్నట్లు చెప్పారు. ప్రతిపాదిత పారిశ్రామిక పార్కులు కందుకూరు మండలం తిమ్మాపూర్, ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు, ఘట్‌కేసర్ మండలం మాదారం, చౌటుప్పల్ మండలం దండు మైలారం ప్రాంతా ల్లో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఒక్కో పార్కు 500 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్, ఇతర ఆధునిక తయారీ రంగాలకు చెందిన పలు ప్రముఖ సంస్థలు ఈ పార్కుల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని ప్రధాన కార్యదర్శి తెలిపారు. పరిశ్రమల స్థాపన ద్వారా భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్ర పారిశ్రామికా భివృద్ధికి కొత్త ఊపు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నాలుగు పార్కులతో పాటు రాష్ట్రంలోని మరో 16 ప్రాంతాల్లో కొత్త పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సంజయ్ జాజు వెల్లడించారు. ప్రాంతీయ సమతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ఈ ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

# శ్రీ పరశురామేశ్వర స్వామివారిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్



**తిరుపతి– సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీయుత రోనంకి గోవిందరావు, ఐఏఎస్ బుధవారం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్‌కు ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి, ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారి దర్శనం కల్పించి, ఆశీర్వచనాలు అందజేశారు. దర్శనం అనంతరం ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వాహణాధికారి కలిసి జాయింట్ కలెక్టర్‌కు స్వామివారి తీర్థప్రసాదాలను అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యం, నిత్య పూజా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్



**రేణిగుంట– సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సీఎంతో చర్చించారు. అనంతరం ఏర్పేడు శ్రీవ్యాసాశ్రమానికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన ఈ ఆశ్రమంలో ఇటీవల వెలుగుచూస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలు, వివాదాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఆశ్రమ ప్రతిష్ఠను కాపాడడంతో పాటు పూర్వ వైభవాన్ని పునరుద్ధరించేలా తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు కోలా ఆనంద్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీవ్యాసాశ్రమానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆశ్రమ గౌరవాన్ని పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోలా ఆనంద్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# కాంచీపురం శ్రీ వరలక్ష్మి సిల్క్స్ ప్రారంభించిన వర్ష



**శ్రీకాళహస్తి - సూర్య వాస్తవం:** పట్టణంలోని నెహ్రూ వీధిలో నూతన కాంచీపురం శ్రీ వరలక్ష్మి సిల్క్స్ షోరూంను జబర్దస్త్ వర్ష ప్రారంభించారు. ఆమెకి వరలక్ష్మి స్టాఫ్ స్వాగతం పలికారు. అభిమానులతో డాన్స్ వేసి సందడి చేశారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో వరలక్ష్మీ సిల్క్స్ పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రంకు రావటం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశంలో యం.సుబ్బయ్య



**శ్రీకాళహస్తి – సూర్య వాస్తవం:** జయ జయహే.శ్రీకాళహస్తి పట్టణంలో బుధవారం ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి మాసారపు.సుబ్బయ్య పాల్గోని కూటమి అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో సుజాత, చంద్రకళ, బాలసుబ్రమణ్యం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా



**రేణిగుంట– సూర్య వాస్తవం:** రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వడమాలపేటకు చెందిన జి.మస్తాన్ (25)కు తిరుపతి స్పెషల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు రూ.10,000 జరిమానాతో పాటు 7 రోజుల సాధారణ జైలు శిక్ష విధించింది. నిందితుడు కోర్టులో తన తప్పును అంగీకరించడంతో మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185(ఎ) కింద కోర్టు ఈ తీర్పు వెలువరించింది.

# ఏపీ స్టూడెంట్ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

## - ఏపీఎస్ జేఏసీ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ముద్దా వెంకట్ గౌడ్



**తిరుపతి ప్రెస్‌క్లబ్ - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ చైర్మన్ డివి కృష్ణ యాదవ్ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నూతన కమిటీలను ప్రకటించడం జరుగుతుందని స్టేట్ ప్రెసిడెంట్ ఉత్తన్న తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులుగా బుద్ధ వెంకట్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని, జిల్లా ఉపాధ్యక్షులుగా నవీన్ కుమార్, బాలాజీ, కార్యదర్శులుగా మనోహర్, పెంచలయ్య, రమణ, సహాయ కార్యదర్శులుగా అశోక్, హర్ష యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ గా పులికొండ చందు, శివమణి లను ఎన్నుకోవడం జరిగిందని, కమిటీ సభ్యులుగా యుగంధర్, గురుతేజ, జస్వంత్, అజయ్, రాజు లను నియమించామని అన్నారు. ఏపీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఉత్తన్న మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో యూనిఫామ్స్ విక్రయాలు చేస్తూ తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతున్నారని, తమిళనాడు తరహాలో ఫీజుల నియంత్రణపై సమగ్ర చట్టం చేసి అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సాంఘిక, సంక్షేమ వసతి గృహాలలోకి విద్యార్థి సంఘాలకు అనుమతి లేదు అని సాంఘిక కార్యదర్శి ఎం ఎం నాయక్ ఇచ్చినటువంటి ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి ప్రజా సంఘాలతో కలిసి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలలో మౌలిక వసతులు కల్పించాలని, ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు అన్ని విభాగాలలో ఖాళీలను భర్తీ చేసి ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చినట్లుగా ప్రతి సంవత్సరం డీఎస్సీ నోటిఫికేషన్, విద్యార్థులకు యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బిషప్స్ డయాసిస్ ఆఫ్ సహవాస కూడిక




**తిరుపతి ప్రెస్‌క్లబ్ - సూర్య వాస్తవం:**
ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి జిల్లాలోని ఎ.న్టి.పి.సి చీపురుపల్లి లోని బేతేలు ప్రేయర్ హాల్ నందు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో బిషప్ సహవాస కూడిక ఏర్పాటు చేయడం జరిగినదని,దీనికి ముఖ్యఅతిథిగా బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారని తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బరియల్ గ్రౌండ్ సమస్య చాలా తీవ్రంగా ఉన్నదని, దీనిని మ్యాచింగ్ గ్రాంట్ రూపంలో త్వరలో పరిష్కరించ నున్నామని తెలిపారు. స్థానిక దైవ సేవకులు 50% వేసుకున్నట్లయితే ప్రవీణ్ మిగతా 50% డబ్బులు ఇవ్వడానికి హామీ ఇచ్చానని తెలిపారు. అలాగే బిషప్స్ కి ఆర్డినేషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని అడిగిన ప్రశ్నకి సమాధానం ఇస్తూ క్రిస్టియానిటీ ఒక ప్రాక్టీస్ మాత్రమేనని దీనికి వారు మాట్లాడే రూల్స్ చెల్లవని క్లారిటీ ఇచ్చారు.

దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా వారి వైఖరిని తెలుపాలని సభాముఖంగా కోరారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా కోనసీమ జిల్లా డయాసిస్ ప్రతినిధులతో పాటు బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు తోపాటు జిల్లా బిషప్స్ మరియు సీనియర్ నాయకులు విచ్చేశారు. ఆంధ్ర ప్రదేశ్‌లో క్రైస్తవ సమస్యల పట్ల పోరాడే వ్యక్తులు, ఆర్గనైజేషన్ చాలా తక్కువ ఉన్నాయని, ఎన్ని ఆర్గనైజేషన్స్ కలిసి వచ్చినా ఎంతమంది నాయకులు కలిసి వచ్చినా కలిసికట్టుగా ఈ సమస్యల్ని పరిష్కరించడానికి కలిసి పనిచేస్తామని ప్రవీణ్ అన్నారు. దేవుని నమ్మిన నాయకులు కలెక్షన్లు, కరప్షన్లు లేకుండా నాయకత్వం వహించే వారిగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ ఎం.ఏ అనిల్ పాల్, బిషప్ శ్రీనివాసరావు, బిషప్ ఎస్ బోస్, బిషప్ షారోన్ రాజ్, బిషప్ ఎమ్. డానియల్, బిషప్ ఉదయ్ కుమార్,రెవ ఎస్ ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర నాట్య కళాపరిషత్ గరుడ అవార్డ్




**తిరుపతి ప్రెస్‌క్లబ్– సూర్య వాస్తవం:** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ టీటీడీ వారి సౌజన్యంతో ఆగస్టు 3 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జాతీయస్థాయి శ్రీ వెంకటేశ్వర నాట్య కళా పరిషత్ 2026 గరుడ అవార్డ్స్ పోటీలు జరుగుతాయని టీటీడీ చీఫ్ పిఆర్ఓ రవి అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాటక ప్రదర్శనలు తిరుపతి మహతి కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నాటక ప్రదర్శనలలో జాతీయస్థాయిలో 10 పౌరాణిక పద్య నాటకాలు, 5 పౌరాణిక పద్య నాటికలు, మూడు బాలల పౌరాణిక పద్య నాటికలు, 12 సాంఘిక నాటికలు, 37 ఏకపాత్రాభినయాలు, 18 భక్తి రస, లలిత సంగీతం పోటీలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు. చిన్నం గారి రమణ మాట్లాడుతూ కరోనా మరియు ఇతర కారణాల మూలంగా శ్రీ వెంకటేశ్వర నాట్య కళాపరిషత్ తిరుపతి లో సుమారు ఆరు సంవత్సరాలుగా నాటక ప్రదర్శనలు చేయలేదని, ఇప్పుడు తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, తిరుపతి మాజీ శాసనసభ్యులు మన్నూరు సుగుణమ్మ, పూర్వపు ఉప కార్యనిర్వహణాధికారి తి.తి.దే. ప్రోత్సాహంతో నూతన కార్యవర్గం ఏర్పాటుతో ముద్దాడ రవిచంద్ర ఐఏఎస్,కార్య నిర్వహణ అధికారి టి టి డి,వారిని అభ్యర్థించగా సహృదయంతో సానుకూలంగా స్పందించి ఆర్థిక సహాయం ప్రకటించారని,హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి మేడసాని మోహన్, డా. టి. రవి,టీటీడీ పౌర సంబంధాల అధికారుల సూచనల మేరకు పరిషత్ నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల కళాకారులకు సుమారు 700 మందికి ఉచిత భోజన వసతి, సదుపాయాలు కల్పిస్తున్నాం అన్నారు. మునుపెన్నడూ జరగని విధంగా బంగారు గరుడ అవార్డు ప్రధానము, నగదు బహుమతులు

యువనున్నామని, ప్రతి నాటికకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్తపల్లి మునిరత్నం, మద్దం గజేంద్ర, శాంబోలా హరినాథ్, గోపాల్ రావు, కళాత్తూర్ భాస్కర్ రెడ్డి, నాదముని రెడ్డి, ఆచారి, మల్లికార్జునయ్య, కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న మాజీ సర్పంచ్ చిన్న ఓబిరెడ్డికి పరామర్శ

- జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి



**గుంతకల్- సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం సొరకాయలపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న ఓబిరెడ్డి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి గారు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్న ఓబిరెడ్డి గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, రామనాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఓబిలేసు, దామోదర్ రెడ్డి, మహేష్ రెడ్డి, మాజీ నాగేశ్వర్ రెడ్డి తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి శుభాకాంక్షలు

- వై. నైరుతి రెడ్డి



**గుంతకల్లు - సూర్య వాస్తవం:** గురు పౌర్ణమి సందర్భంగా వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు వై. నైరుతి రెడ్డి ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి మాట్లాడుతూ గురువు అనేది జ్ఞానానికి ప్రతిరూపమని, అజ్ఞానాంధకారాన్ని తొలగించి సన్మార్గంలో నడిపించే దైవస్వరూపమని పేర్కొన్నారు. సద్గురు శ్రీ షిర్డీ సాయిబాబా బోధించిన "సబ్కా మాలిక్ ఏక్" అనే సందేశం మానవాళికి మార్గదర్శకమని, ప్రేమ, సేవ, శాంతి, సౌభ్రాతృత్వ భావాలతో ప్రతి ఒక్కరూ జీవించాలని పిలుపునిచ్చారు. సద్గురు శ్రీ షిర్డీ సాయిబాబా వారి కరుణాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ, గురు పౌర్ణమి సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు అనంతపురం వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి తెలిపారు. గురువుల ఆశీస్సులతో సమాజం సన్మార్గంలో పయనించాలని ఆకాంక్షించారు.

## బ్యాంకులు బిజినెస్ కరస్పాండెంట్ యూనిట్ల తనిఖీ

- జనార్ధన్ ఎల్‌డిఎం



**చెన్నూరు - సూర్య వాస్తవం:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ,ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మరియు వాటి బిజినెస్ కరస్పాండెంట్ శాఖలను ఎల్ డి ఎం సందర్శించి వాటి పనితీరు గురించి తెలుసు కున్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన ఈ క్రాప్ నమోదు, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కేవైసీ, నామినేషన్ గురించి ప్రజలకు వివరించి, ఈ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలియజేశారు.అలాగే ఈ బ్యాంకులలో పిఎమ్ఎస్బిఐ, పిఎంజెబివై, సురక్ష సమృద్ధిని యోజన,వంటి ఇన్సూరెన్స్ పథకాలను ఆయన వివరించడం జరిగింది వీటిని నిర్ణయించుకుని దానికి సంబంధించినటువంటి రుసుము చెల్లిస్తే ఏదైనా అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు తద్వారా దాన్నుంచి ప్రయోజనం కలుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ప్రసాద్, సి.వీరప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఆగిపోయిన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

- మండల కన్వీనర్ కృష్ణమూర్తి



**అమరాపురం- సూర్య వాస్తవం:** మండల పరిధిలోని అమరాపురం నుండి వీరప సముద్రం కర్ణాటక బార్డర్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం 3.5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి తెలిపారు. ఆగస్టు 5వ తేదీన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ నియోజకవర్గ బీసీల అధ్యక్షులు మారుతి ప్రసాద్ మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప ఎస్సీ సెల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జయకుమార్, ఎస్సీ సెల్ తాలూకా ఉపాధ్యక్షుడు, సర్పంచి విశ్వేశ్వర టిడిపి యువ నాయకుడు నాగోన్ పల్లి మంజునాథ్, కె ఎన్ఎం శివకుమార్, మద్దనకుంట రఘు యాదవ్, కన్వీనర్ నవీన్ కుమార్, తదితరులు తెలియజేశారు.

# శ్రీషిరిడి సాయిబాబా గురు పౌర్ణమి మహోత్సవం

- కూడేరులో భక్త శ్రద్ధల నడుమ గురు పౌర్ణమి వేడుక
- భక్తులతో కిటకిటలాడిన షిరిడి సాయిబాబా ఆలయం - సనాతన ధర్మమే భక్తీ మార్గం ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి



**కూడేరు - సూర్య వాస్తవం:** కూడేరు మండల కేంద్రంలోని బుధవారం రోజున గురు పౌర్ణమి పురస్కరించుకుని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా కు ఉదయాన్నే పాలాభిషేకం పంచామృత అభిషేకం, అలంకరణ,,అర్చన మహానైవేద్యం, మహామంగళహారతి పల్లకి సేవ రాహు కాలం పూజలో భాగంగా కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారు.ఈ గురు పౌర్ణమి వేల భక్తుల సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటికీడలాడిపోయింది. భక్తులు స్వామివారి ఈ అభిషేకం, హోమము యందు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ సాయిబాబా ను దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా సనాతన ధర్మామే భక్తి మార్గమని మానవుడు సనాతన ధర్మాన్ని పాటించినప్పుడే మనిషిలోని అజ్ఞానం తొలగి జ్ఞానం తేజోవంతమై... దైవం మానవ రూపంలో అవతరిస్తుందని ఆమె అన్నారు. షిరిడి సాయిబాబా నామాన్ని జపించినచో సకల కష్టాలు తొలగిపోయి ఆరోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించగలడని అదియే గురువు యొక్క ప్రధానమైన మార్గమని ఆమె అన్నారు. మనిషి నిత్యజీవితంలో ఏ కార్య సిద్ధిని సాధించాలన్నా గురువు లేనిదే ఎటువంటి కార్య సిద్ధిని సాధించలేమని గురువును నిరంతరం ధ్యానిస్తూ సేవిస్తూ ఆరాధించడం వల్లే దైవమార్గాన్ని పొందగలమని శ్రీ షిరిడి సాయిబాబా సేవించినచో సకల పాపాలు తొలగి ప్రశాంతమైన జీవితాన్ని గడపగలమని భక్తుల యొక్క హితం కోరడమే గురువు యొక్క ప్రధాన మార్గమని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజితా రెడ్డి అన్నారు. ఈ గురు పౌర్ణమి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీషిరిడి సాయిబాబా సన్నిధి నందు పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు.

# ప్రజల్లో ధైర్యాన్ని పెంపొందించడమే పుట్ పెట్రోలింగ్

- యస్ ఐ రాజశేఖర్




**పాలసముద్రం - సూర్య వాస్తవం:** మండలంలోని ప్రజలకు ధైర్యము పెంపొందించడానికి మేము ఉన్నామని పాలసముద్రం యస్ఐ రాజశేఖర్ ప్రజలకు తెలియజేశారు చిత్తూరు జిల్లా ఎస్పీ తుషేర్ దూడి ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం మండలంలోని బలిజ కంద్రిక ప్రధాన రహదారిపై యస్ ఐ తన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ కాలి నడక న నడుస్తూ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి ప్రజల నుండి సహాయ సహకారాలు అవసరమని తెలియజేశారు. గ్రామాల్లో ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు గాని అసాంఘిక కార్యకలాపాలు గాని నిర్వహిస్తుంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని అలా సమాచారం ఇచ్చిన వ్యక్తులను పేర్లను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు తెలియజేశారు. అనుమానిత వ్యక్తుల కదలికలపై వలన దొంగతనాలు మరియు నేరాలు జరగకుండా నిరోధించవచ్చునని వీటికి ప్రజలు నుండి సహాయ సహకారాలు అవసరమని తెలియజేశారు. గ్రామాల్లో ఆకతాయిలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ కాలినడకన గస్తి చేపట్టి ఆకతాయిలా ఆగడాలను అరికడతామని హెచ్చరించారు ప్రజలకు సురక్షితమైన వాతావరణ కల్పించడానికి పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటారని వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక పోలిష్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండపేట స్మార్ట్ కిచెన్ పై డాక్యుమెంటరీకై సందర్శించిన కలెక్టర్

- రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తున్న కొండపేట స్మార్ట్ కిచెన



**చెన్నూరు - సూర్యవాస్తవం:** చెన్నూరు మండలంలోని కొండపేట గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఉత్తర్వులతో ఎంతో ప్రతిష్టాత్మకంగా దాదాపు 40 లక్షల రూపాయలతో ఆదర్శ స్మార్ట్ కిచెన్ కింద నిర్మించిన దానిపై డాక్యుమెంటరీ చేసేందుకు బుధవారం రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ తో పాటు జిల్లా అధికారులతో కలిసి సందర్శిశీచి పరిశీలన చేశారు. డాక్యుమెంటేషన్ కోసం కేంద్రం ప్రచార శాఖ తో పాటు, పలువురు

జిల్లా అధికారులు కలిసి స్మార్ట్ కిచెన్ నిర్మాణం తీరు, అక్కడ వంటలు చేసే వంట గదులు, ఆర్వోప్లాంట్, వంట సిబ్బంది వేషధారణ, వారు తీసుకుంటున్న జాగ్రత్తలు, ఎలాంటి పోషక విలువలతో కూడిన ఆహారం విద్యార్థులకు అందిస్తున్నారనే పలు అంశాలతో కూడిన డాక్యుమెంటేషన్ చేయనున్నట్లు తెలియ వచ్చింది. కొండపేటలో స్మార్ట్ కిచెన్ నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచిరాష్ట్రంలోని పలు జిల్లాల కలెక్టర్లు డీఈవోలు వచ్చి ప్రత్యేక పరిశీలన గావించడం జరిగింది. ఈ స్మార్ట్ కిచెన్ నిర్మాణం విశేష ఆదరణ కల్పించే విషయంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఎంతో శ్రద్ధ తీసుకోవడం అందరికీ తెలిసిన విషయమే. స్మార్ట్ కిచెన్ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించడంతోపాటు ,రాష్ట్రంలోనే ఆదర్శ స్మార్ట్ కిచెన్గా తయారు చేయడంలో కలెక్టర్ పాత్రకీలకమనే చెప్పాలి.

ఎందుకంటే ఈ స్మార్ట్ కిచెన్ నిర్మాణం అయినప్పటి నుంచి కనీసం 10, 15 సార్లు ఆయన పరిశీలన గావించారు. అది కాకుండా నిర్మాణం ప్రారంభ దశ నుంచి దశలవారీగా ఏ విధంగా పనులు జరుగుతున్నాయి,అవి ఎలా సాగుతున్నాయి అనే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ఆయన స్మార్ట్ కిచెన్ పై చూపిన శ్రద్ధకు తార్కానమనే చెప్పాలి. అంతేకాకుండా ఈ నిర్మించే కార్యక్రమంలో భాగంగా ఇతర జిల్లాల నుంచి కలెక్టర్లు, డీఈవోలు స్మార్ట్ కిచెన్ను సందర్శించడం, ప్రత్యేకంగా పరిశీలించడం చూస్తేమన కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ ఎలాంటి శ్రద్ధ తీసుకున్నారు దాని నిర్మాణం తీరు అనే విషయం స్పష్టంగా కనబడుతుందనే చెప్పాలి. ఈ కార్యక్రమంలో స్మార్ట్ కిచెన్ నోడల్ అధికారి విజయ్ కుమార్, ఆర్డిఓ మురళి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, పి ఆర్, ఆర్ డబ్ల్యు ఎస్సీలు మద్దన్న, ఏడుకొండలు, డీఈవో శంషుద్దీన్, తహసిల్దార్ విజయకుమారి, ఎంపీడీవో కిరణ్ మోహన్, ఎంఈఓలు జె.సునీత, ఎన్.సునీతాలు పి ఆర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్లు విష్ణువర్ధన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, ఏపీఎం వెంకటేష్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల పాలిట పెద్దదిక్కు
# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన సాయన్న

**- కన్నీళ్లు తుడిచే మనసున్న నాయకుడికి ఘన జన్మదిన వేడుకలు**

**- 'సేవే ఆయన శ్వాస... పేదవాడి చిరునవ్వే ఆయనకు నిజమైన బహుమతి' : దాదిరెడ్డి భాగ్యమ్మ**




**చెన్నూరు - సూర్య వాస్తవం:** కొందరు నాయకులు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలకు కనిపిస్తారు. కానీ కష్టాల్లో ఉన్న పేదవాడి ఇంటి తలుపు తట్టే నాయకులు మాత్రం చాలా అరుదు. అలాంటి అరుదైన వ్యక్తిత్వం కలిగిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్యసాయినాథ శర్మ (సాయన్న) జన్మదిన వేడుకలు చెన్నూరు మండలంలో ప్రజల ప్రేమాభిమానాల మధ్య ఘనంగా జరిగాయి. ఎన్నో నిరుపేద కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచిన సాయన్నను ఆశీర్వదించేందుకు వృద్ధులు, మహిళలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. "మా ఇంట్లో కష్టం వచ్చిన ప్రతిసారి ముందుగా గుర్తొచ్చేది సాయన్నే... ఆయన చేసిన మేలు జీవితాంతం మర్చిపోలేం" అంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. వారి మాటలు అక్కడున్న వారిని సైతం కంటతడి పెట్టించాయి. వేడుకలకు ముందు చెన్నూరులోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ప్రార్థించారు. అనంతరం రామనపల్లెలో దాదిరెడ్డి భాగ్యమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా నాయకురాలు దాదిరెడ్డి భాగ్యమ్మ మాట్లాడుతూ, "పేదవాడి కన్నీరు చూస్తే చలించిపోయే హృదయం సాయన్నది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ఆయనకు రాజకీయాల కోసం కాదు... అది ఆయన మనసు. ఎలాంటి ప్రచారం లేకుండా ఎందరో పేద విద్యార్థులకు, వృద్ధులకు, నిరుపేద కుటుంబాలకు సహాయం చేసిన సేవామూర్తి సాయన్న. ప్రజల ప్రేమతో గెలిచిన నాయకుడు ఆయన" అని కొనియాడారు. "సాటి మనిషి బాధను తన బాధగా భావించే నాయకుడు ఈ రోజుల్లో చాలా అరుదు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తి సాయన్న. అందుకే ఆయనను ప్రజలు నాయకుడిగా కాదు... తమ ఇంటి మనిషిగా భావిస్తున్నారు" అని ఆమె అన్నారు. సాయన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, పేద ప్రజలకు ఆయన సేవలు మరింత విస్తరించాలని, భగవంతుడు ఆయురారోగ్యాలతో దీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దబుద్ధి వెంకటశివప్రసాద్, తుపాకుల జనార్దన్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గోపిరెడ్డి సుబ్బారెడ్డి, చెంగా బ్రహ్మయ్య, మధు, ప్రసాద్, శివ, చరణ్‌తో పాటు సాయన్న అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



**నార్పల- సూర్య వాస్తవం:** మండలంలో భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు నిర్వ హించారు. మండల కేంద్రమైన నార్పలలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో షిరిడి సాయి బాబా విగ్రహానికి ఆలయ అర్చకులు బ్రహ్మేంద్ర స్వామి అభిషేకము అర్చనలు చేశారు పట్టు వస్త్రాలతో పాటు రంగురంగు రకరకాల పుష్పా లతో, వెండి, బంగారు ఆభరణాలతో శోభాయ మానంగా అలంకరించారు. తీర్థప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా నార్పల లోని చింతవనం కొట్టాలో సాయిబాబాకు ప్రత్యేక అలంకరణ చేశారు. బొందల వాడలోని సప్తగిరీష శిరిడి సాయి దేవాలయంలో సాయిబాబాకు ప్రత్యేక అలంకరణ చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నిచోట్ల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి సాయిబాబాను దర్శనం చేసుకున్నారు. వ్యాస మహర్షి జయంతి పూర్ణిమ గురుపూర్ణిమగా మారి గురువులుగా ఉన్నటువంటి దేవాలయాలలో తమ యొక్క గురువులకు ప్రత్యేక పూజ చేసుకొని ప్రీతిపాత్రులయ్యారు. నార్పల లోని సిద్ధార్థ పిరమిడ్ ధ్యానులు నందవరంలో సదానంద గురూజీ ఆశ్రమంలో గురు పూర్ణిమ వేడుకలకు మండల నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

సుభాష్ పత్రీజీ గురువైన సదానంద గురూజీ సమాధి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మి కార్యక్రమంలో సంగీత విభవారి కార్యక్రమంలో ధ్యానులు పాల్గొన్నారు. పిప్పళ్ళ ప్రసాద్ గురూజీ అందించిన సంగీత ధ్యానం ధ్యానులను మంత్రముగ్ధులను చేసింది.

# మాజీ కౌన్సిలర్
# కృపా సుజాతమ్మను పరామర్శించిన వై. నైరుతి రెడ్డి



**గుంటకల్- సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజక వర్గ క్రిస్టియన్ మైనార్టీ కన్వీనర్ బింగి కిరణ్ బాబు, 14వ వార్డు అధ్యక్షుడు అరుణ్ కుమార్ (తమ్ము) గార్ల తల్లి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకురాలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కృపా సుజాతమ్మ ఇటీవల మోకాళ్ల శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలుసుకున్న అనంతపురం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కృపా సుజాతమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వై. నైరుతి రెడ్డి, ఆమెకు ధైర్యం చెబుతూ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా సేవలందించిన నాయకురాలిగా ఆమె సేవలను కొనియాడుతూ, తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనేలా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రంగస్వామి, "వీణ ఫాయాజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు వాల్మీకి శివరాం, వరదరాజులు, జీప్ రమణ, కేవీ రమణ, నరేష్, హమాలి రామాంజి, రమేష్ రెడ్డి, 14 వ వార్డు నాయకులు సునీల్ కుమార్, గోపినాథ్ రెడ్డి, హేమలత రెడ్డి, లావణ్య, వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, క్రాంతి, షఫీ, పుల్లారెడ్డి, వెంకటేష్, రాజ్‌కుమార్, వైఎస్సార్సీపీ నాయకులు ఖురేషి అన్వర్, మల్లికార్జున, పోలీస్ అబ్దుల్, డీఎం మా బాషా, వై. బ్రహ్మేంద్ర కుమార్, అరటిపండ్ల చంద్ర, ఇంతియాజ్ హుస్సేన్, మార్తాడు దాదా పీరా, మైనుద్దీన్ (సప్లయర్స్ మైన్), ఆనంద్ కుమార్ (నందు), మహమ్మద్ రఫీ, మస్తాన్, గుంతకల్లు పట్టణ కన్వీనర్ వీణ= ఖాలిల్, గుంతకల్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ అబ్దుల్ బాసీద్, గుంతకల్ నియోజకవర్గ వాలంటరీ వింగ్ కన్వీనర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**అమరాపురం- సూర్య వాస్తవం:** మండల కేంద్రంలోని బుధవారం గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బక్కలతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను తీసుకున్నారు. అనంతరం భక్తులకు స్వయంగా ప్రసాద వితరణ చేసి అందరితో కలిసి ప్రసాదాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ గ్రూప్ పౌర్ణమి పర్వదినాన్ని శ్రీ సత్య సాయి బాబా, శిరిడి సాయిబాబా ఆశీస్సులు మండల ప్రజలందరికీ నిండుగా లభించాలని ఈ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. బాబా బోధించిన మానవసేవే మాధవసేవ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సాయిబాబా సేవ సమితి సభ్యులు ఎంబి అశోక్ కుమార్ శక్తి ప్రసాద్ కొప్పరం విజయ్ కుమార్ బండ్లపల్లి రాము మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, పతంగి అశోక్ కుమార్, వాల్మీకి జిల్లా నాయకుడు మంజునాథ్, శివరాం జగ్గీ, మరియు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని మహా మంగళహారతి తీర్థ ప్రసాదాన్ని వినియోగించి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు సాయిబాబా సేవ సమితి సభ్యులు తెలియజేశారు.

## చెన్నూరులో గురు పౌర్ణమి వేడుకలు



**చెన్నూరు - సూర్య వాస్తవం:** చెన్నూరులో గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజు శ్రీ సాయినాథ స్వామి ఆలయాలలో మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఆషాడ మాసంలో వచ్చే పౌర్ణమిని గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అంటారు. మహాభారతాన్ని వేదాలను విభజించి లోకానికి జ్ఞానాన్నిపంచిన ఆది గురువు వేదవ్యాసుడు జన్మించిన రోజే ఇది.అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని ప్రసాదించే గురువులను భక్తితో పూజించి కృతజ్ఞతలు తెలిపే పవిత్ర దినం ఇది. గురు పౌర్ణమి సందర్భంగా ముఖ్యంగా బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ సాయినాథ స్వామి ఆలయంలో, చౌడేశ్వరి దేవాలయం వీధిలో వెలసిన సాయినాధుని ఆలయాల్లో ఉదయం నుంచి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ టీటీడీ బోర్డు సభ్యులు
## నవనీశ్వర్ రెడ్డి మృతి



**చెన్నూరు- సూర్య వాస్తవం:** చెన్నూరు మండలం ముండ్లపల్లి గ్రామానికి చెందిన మాజీ టీటీడీ బోర్డు సభ్యులు నవనీశ్వర్ రెడ్డి (85) మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈయన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో 2004 నుంచి 2006వ సంవత్సరం వరకు టీటీడీ బోర్డు సభ్యులుగా కొనసాగారు. మృతి చెందిన నవనీశ్వర్ రెడ్డి భౌతికయాన్ని బుధవారం రోజు మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ అప్పిరెడ్డి మల్లికార్జున్రెడ్డి, మండల కన్వీనర్ జి ఎన్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివరాంరెడ్డి, ఎంపీపీ సురేష్ యాదవ్, ఎంపిటిసి నిరంజన్ రెడ్డి, తదితరులు భౌతికయని సందర్శించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని దేవుణ్ణి ప్రార్థించారు.

## త్రాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన



**శ్రీకాళహస్తి - సూర్య వాస్తవం:** పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించేందుకు రూ,27.30 కోట్ల పనులకు బుధవారం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. పానగల్ ప్రాంతంలో శంకుస్థాపన చేసిన సంబంధిత పనులను మొత్తం రూ. 27.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నీటి సరఫరా మెరుగుదల పథకం కింద మిట్టకండ్రిగ, ఎస్డీకే నగర్ ప్రాంతాల్లో 200 కిలోలీటర్ల సామర్థ్యం గల రెండు ఎత్తైన నీటి నిల్వ ట్యాంకులు నిర్మించనున్నారు. పాత పైప్లైన్ల స్థానంలో ఆధునిక పైప్లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు రాజీవ్ నగర్ ప్రధాన రహదారిలో హెచ్డీపీ పైప్లైన్ పునరుద్ధరణ పనులు చేపట్టనున్నారు. పట్టణంలో మొత్తం 9.01 కి.మీ. పంపింగ్ మెయిన్ పైప్లైన్, 22.09 కి.మీ. పంపిణీ వ్యవస్థ అభివృద్ధి చేసి 3,000 ఇంటింటి నీటి కనెక్షన్లు కల్పించనున్నారు. ఈ పనులను హైదరాబాద్ ఎం ఎస్ మెగా కన్స్ట్రక్షన్స్ వారు చేపడు తు న్నారు. కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్, తిరుపతి వారి ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమములో కె. సందీప్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్, తిరుపతి కె.వి.కృష్ణా రెడ్డి, కమీషనర్, రవి ప్రకాష్ మునిసిపల్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్స్, మునిసిపల్ సిబ్బంది పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిద్దాం

**- స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపు**



**రామకుప్పం- సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిలనిరాష్ట్ర గ్రంధాలయ డైరెక్టర్ మనస్వామి, జిల్లా నేత నారాయణ చారి, మండల అధ్యక్షుడు వెంకటరమణ, అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నాయకులు కార్యకర్తలతోబుధవారం స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆవరణలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి చైతన్యం తీసుకురావాలన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం పథకాలు సద్వినియోగం చేసుకునేలా వారి సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీకి అంకితభావంతో పనిచేసి పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ నరసింహులు, కృష్ణ నాయక్, శ్రీనివాసులు రెడ్డి, రామ్మూర్తి, చిన్నకృష్ణ, చలపతి, గుర్రప్ప, వెంకట్రామ గౌడు, రవి రెడ్డి, విశ్వనాథ్, మహమ్మద్ రఫీ, జయశంకర్, బాలకృష్ణ, వెంకటాచలం, అవినాష్, బాలరాజు, సుబ్రి, ఆదిల్, మంజునాథ్, సురేష్, నియాజ్ తదితరులు పాల్గొన్నారు

# రామకుప్పంలో గురు పౌర్ణమి వేడుకలు



**రామకుప్పం - సూర్య వాస్తవం:** రామకుప్పం మండలంలో ఆలయాల్లో గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి, మండల కేంద్రంలోని రామకుప్పం లోని సాయిబాబా, శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో పంచామృత అభిషేకం వివిధ పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాటు చేశారు. సాయంత్రం సాయిబాబా ఉత్సవమూర్తికి వేద పండితులు సుందరంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో విహరింపజేశారు. భక్తాదులు అడుగడుగున కొబ్బరికాయలు కొట్టి కర్పూర హారతిరిచి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ప్రారంభించిన ఎమ్మెల్యే



**తిరుపతి - సూర్య వాస్తవం:** నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత కోసం స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద 2.5 కోట్లతో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను బుధవారం ఉదయంఎం.ఎస్. సుబ్బలక్ష్మి కూడలిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. దీనితో నగరంలోని 11 ప్రధాన సర్కిల్స్ లో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చాయి. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నూతన ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. వాహనదారులు ముఖ్యంగా టూ వీలర్స్ ట్రాఫిక్ సిగ్నల్స్‌కు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన కోరారు. అలాగే ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు సిగ్నల్స్ పాటించి ఎటువంటి అప్పాయాలు జరగకుండా సహకరించాలని ఆయన కోరారు. స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సిగ్నలింగ్ వ్యవస్థ కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం కావడం వల్ల ఆటోమేటిక్ గా సిగ్నల్ జంప్ అయితే బిల్లులు పడతాయని ఆయన గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరూ సిగ్నలింగ్ వ్యవస్థను అనుసరించాలని మరొక్కసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కొండయ్య, భక్తవత్సలం, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్ ఈ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ ఈ.ఈ. రవి, మునిసిపల్ ఇంజినీర్లు తులసి, గోమతి, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ మునికృష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



**తొట్టంబేడు- సూర్య వాస్తవం:** మండలంలోని సాంబయ్యపాలెం గ్రామంలో తాగినీటి సమస్య ఉందని టిడిపి తొట్టంబేడు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజ నాయుడు దృష్టికి తీసుకురావడంతో ఆయన సమస్యను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన ఆదేశాల మేరకు మంగళవారం మునిరాజా నాయుడు, వెంకటా చలపతి, ఎంపీడీవో సురేంద్రనాథ్ సాంబయ్యపాలెం గ్రామానికి చేరుకొని ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద ఉన్న బోరును రిఫ్లష్ట్ చేయమని ఆదేశించారు. గ్రామానికి నీరు సరిపోవని గ్రామస్తులు తెలియజేయడంతో ఆ గ్రామంలోని ఓ రైతుతో మాట్లాడి ఆయన స్థలంలో గ్రామానికి తాగునీటి బోరును ఏర్పాటు చేసే విధంగా మాట్లాడారు. గురువారం యుద్ధ ప్రాతిపదికన బోర్ వేయించి గ్రామస్తులకు తాగునీరు అందించాలని ఎంపీడీఓ సురేంద్రనాథ్ ని కోరారు.

# వీఆర్వో పై టీడీపీ నాయకుడు దాడి

**- తహసీల్దార్ ఆఫీస్ కు రాకూడదని వైసీపీ నాయకులకు హుకుం**

**- వైసీపీ నాయకుడు పై టీడీపీ నాయకుడు దాడి - టీడీపీ నాయకుడు పై ఇరువురు పోలీసులకు ఫిర్యాదు**



**రొంపిచెర్ల - సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా, రొంపిచెర్ల మండలం, మోటుమల్లెల గ్రామ వీఆర్వో దామోదరం పై టీడీపీ నాయకుడు సుందరం దాడి చేసినట్లు రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి... మోటుమల్లెల గ్రామ పంచాయతీలో భూముల రీ సర్వే జరుగుతున్నాయి. అదే గ్రామానికి చెందిన పలువురు వైఎస్ఆర్సీపీ నాయకులు వారి భూములకు సంబంధించిన రికార్డులను విఆర్ఓ కు ఇచ్చేందుకు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లారు. అయితే మోటుమల్లెల గ్రామపంచాయతీ బెస్తపల్లి కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సుందరం వైసీపీ నాయకుల పనులు ఎందుకు చేస్తున్నావని వీఆర్వో దామోదరం ను బెదిరించారు. తను ప్రభుత్వ ఉద్యోగినని నాకు పార్టీలతో పనిలేదని అందరి రికార్డులను తీసుకొని వారికి భూ సమస్యలు లేకుండా రీ సర్వేలో న్యాయం చేయాలని ఉందని వారికి వివరించారు. అయితే నాకే ఎదురు చెపుతావా, వైఎస్సార్సీపీ నా కొడుకులను ఎవరిని తహసీల్దార్ కార్యాలయంలోకి రానివ్వకూడదని వీఆర్వో దామోదర్ పై దాడి చేసి కొట్టారు. ఈ దాడిలో వీఆర్వో నోటిలో దంతం ఒకటి ఊడిపోయింది. అలాగే కుర్చీతో కొట్టడం వల్ల తీవ్ర గాయాలు అయ్యాయి. అలాగే అక్కడే ఉన్న మోటుమల్లెల చెందిన వైఎస్సార్సీపీ నాయకులు గురుస్వామి నాయుడు, నగిరి దళితవాడ కు చెందిన వెంకటేష్ పై దాడి చేసి కొట్టాడు. వైఎస్సార్సీపీ నాయకులు ఎవరు తహసీల్దార్ కార్యాలయానికి రాకూడదని హుకుం జారీ చేశారు. దీనిపై వీఆర్వో దామోదర్, వైయస్ఆర్ సీపీ నాయకులు గురుస్వామి నాయుడు వేరువేరుగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రొంపిచెర్ల పోలీసులు తెలిపారు.

**జిల్లా కలెక్టర్ కు ఎస్పీకి ఫిర్యాదు :** మోటుమల్లెల గ్రామ వీఆర్వో దామోదరం పై తెలుగుదేశం పార్టీ నాయకుడు సుందరం దాడి చేశారని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ, జేసీ లకు ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ కిరణ్ కుమార్ తెలిపారు. నిందితులపై వెంటనే కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశించినట్లు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరు దాడి చేసిన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

# వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**- ఆసుపత్రి అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేయండి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**కార్వేటినగరం-సూర్యవాస్తవం:** వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం కార్వేటి నగరం మండల పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందు తున్న సేవలు, ఔషధాల నిల్వ, పరిసరాల శుభ్రత, రికార్డులను పరిశీలించారు. రోగు లతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందు తున్నాయోనని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఉండకూడదని, రోగులకు అవసరమైన సేవలను అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో నిరుపయోగంగా ఉన్న భవనాలను పరిశీలించారు, పాత భవనాన్ని పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని డాక్టర్లకు సూచించారు. ఓపి శాతం పెంచాలని ఆదేశించారు, డయాలసిస్ పేషెంట్లకు సక్రమంగా సేవలు అందించాలి, ఆసుపత్రి అభివృద్ధి కొరకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎంత మేర నిధుల అవసరము సిద్ధం చేయాలని ఆదేశించారు, వచ్చిన పేషెంట్లకు సురక్షితం మైన త్రాగునీరు అందజేయాలని ఆదేశించారు. బోర్లను పరిశీలించారు, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రం ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీపతి, గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త జోన్‌కు కొత్త కార్యవర్గం

**- రైల్వే కార్మిక సంక్షేమానికి కృషి చేస్తాం**




**రేణిగుంట- సూర్య వాస్తవం:** సౌత్ కోస్ట్ రైల్వే కొత్త జోన్ ఏర్పాటుతో సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ వర్క్‌షాప్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జనరల్ సెక్రటరీ సి.హెచ్. శంకర్రావు, జోనల్ ప్రెసిడెంట్ జి.ఎన్.ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో వర్క్‌షాప్ డివిజనల్ ప్రెసిడెంట్‌గా కామ్రేడ్ కాళహస్తి బాబు, డివిజనల్ సెక్రటరీగా ఎం.జి.ఎం. నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. క్యారేజ్ రిపేర్ షాప్ (సీఆర్ఎస్) తిరుపతి బ్రాంచ్‌కు చెందిన . సదాశివరెడ్డి, మునిరాదయ్య , మునికుమార్ అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీలుగా, హెన్రీ పాల్ జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సీఆర్ఎస్ తిరుపతి బ్రాంచ్‌లో చైర్మన్ కే. సదాశివరెడ్డి అధ్యక్షతన నూతన కార్యవర్గ సభ్యులకు ఘన సత్కారం నిర్వహించారు. ట్రెజరర్ పి. మునికుమార్, కార్యవర్గ సభ్యులు చంద్రనాయక్, గాండీవం, దిలీప్ కుమార్, సీసీఎస్ డెలిగేట్లు నరేంద్ర కుమార్, అరుణ్, క్యాంటీన్ డైరెక్టర్ ఏ. బాబు, బీఈసీ సభ్యులు, యూత్ సభ్యులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, వీర మహిళ నాయకురాళ్లు, యాక్టివ్ యంగ్ వర్కర్స్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన డివిజనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ కాళహస్తి బాబు, తమ విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన జనరల్ సెక్రటరీ సి.హెచ్. శంకర్రావు, జోనల్ ప్రెసిడెంట్ జి.ఎన్.ఎస్. శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, నాయకులుగా కాకుండా కార్మిక సేవకులుగా 24 గంటలు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఓబీసీ అసోసియేషన్ సెక్రటరీ వెంకటరమణ, చైర్మన్ మునెయ్య, ట్రెజరర్ సుధీర్, వారి కార్యవర్గ సభ్యులు, ఎస్సీ/ఎస్టీ అసోసియేషన్ ట్రెజరర్ విజయ్, అసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ రమేష్ బాబు తదితరులు హాజరై నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందించారు. భారీ సంఖ్యలో రైల్వే కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుప్పంలో భువనమ్మ పర్యటన విజయవంతం

**- రైతులు, మహిళలతో ముఖాముఖి - అభివృద్ధి కార్యక్రమాలపై భరోసా**



**కుప్పం- సూర్యవాస్తవం:** కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి మూడో రోజు పర్యటన బుధవారం విజయవంతంగా కొనసాగింది. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, రైతులతో మమేకం కావడం, మహిళలతో ప్రత్యక్షంగా సంభాషించడం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం వంటి అంశాలతో ఆమె పర్యటన కొనసాగింది. ఉదయం తన స్వగృహంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన నారా భువనేశ్వరి, అనంతరం కుప్పం మండలంలోని హార్టికల్చర్ హబ్‌ను సందర్శించారు. అక్కడ అమలు చేస్తున్న వివిధ ఆధునిక వ్యవసాయ విధానాలు, పంటల సాగు, సాంకేతిక పద్ధతులపై అధికారులను, రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడిన ఆమె, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులు కాలానుగుణంగా, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు చేసుకునేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కుప్పం రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు.

అనంతరం హార్టికల్చర్ హబ్‌లో మొక్కలు నాటి పచ్చదనం పరిరక్షణకు తన మద్దతు తెలిపారు. అనంతరం వసనాడు గ్రామానికి చేరుకున్న భువనేశ్వరికి స్థానిక మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. మహిళా సాధికారత కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నారని, స్వయం సహాయక సంఘాలైన డ్వాక్రా గ్రూపులు మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన పునాది వేశాయని చెప్పారు. నిరుద్యోగ నిర్మూలనలో భాగంగా కుప్పం నియోజకవర్గంలో ఇప్పటికే 30 భారీ పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని, అవన్నీ పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తే వేలాది మంది యువతకు ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె తెలిపారు. కుప్పాన్ని పారిశ్రామికంగా,
ఆర్థికంగా మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం బాబునగర్ ప్రాంతంలో ఇటీవల కుంభాభిషేకం జరిగిన దశమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. తదుపరి వేపూరు గ్రామానికి బయలుదేరిన భువనేశ్వరి, మార్గమధ్యంలోని చెక్కునత్తం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. వేపూరుకు చేరుకున్న అనంతరం మహిళలతో ప్రత్యేక ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వారి సమస్యలు, అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని, మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. అనంతరం శాంతిపురం మండలంలోని తన స్వగృహానికి
చేరుకోవడంతో నారా భువనేశ్వరి మూడో రోజు పర్యటన ముగిసింది. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, రైతులు, మహిళలు, పార్టీ కార్యకర్తలతో సమావేశమవుతూ కొనసాగిన ఈ పర్యటనకు నియోజకవర్గ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# దైవభక్తి, సేవలతో మనిషి జీవితం సార్థకం

**- రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్**

**- కార్మికులకు వస్త్రాలు, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ - సాయిబాబా మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు**



**తిరుపతి- సూర్య వాస్తవం:** దైవభక్తి, సేవా కార్యక్రమాలతో మనిషి జీవితం సార్థకమని, మానవసేవయే మాధవ సేవ అని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అన్నాడు. బుధవారం తిరుపతి కొర్లగుంటలోని సమర్థ సద్గురు శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్య అతిథులుగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, తిరుపతి నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి (హెల్త్ ఆఫీసర్) డాక్టర్ యువ అన్వేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ శిరిడి సాయిబాబా మందిరం ధర్మకర్త జవ్వాది సాంబయ్య, లక్ష్మమ్మ, దంపతులు అత్యంత వైభవంగా సేవా కార్యక్రమాలు నిర్వహించా రన్నారు.

ఆలయ ధర్మకర్తలు జవ్వాజి శాంబయ్య,లక్ష్మమ్మ దంపతుల ఆధ్వర్యంలో నరసింహ యాదవ్ చేతులమీదుగా చంద్రగిరి మండలం పనపాకం పంచాయతిలోని అరిగిలవారిపల్లె అంగన్వాడీకి, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పనపాకం పేట ప్రాథమిక పాఠశాలకు ఆరడుగుల రాక్ ను పంపిణీ చేశారు. రామచంద్రాపురం మండలం బొప్పరాశిపల్లె ప్రాథమిక పాఠశాలకు 32 టీవీ, పుస్తకాలు, పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ఆదర్శంగా నిలిచారని నరసింహ యాదవ్ ప్రశంసించారు. ప్రతి ఏడాది గురు పౌర్ణమి రోజు విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయడంతో పాటు ఆశ్రమాలకు బియ్యం, పేదలకు వస్త్రాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా చేస్తున్నారని ఆయన కొనియాడారు. దైవభక్తితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషదాయక మన్నారు ఇలాంటి
కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తున్నానని నరసింహ యాదవ్ అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి (హెల్త్ ఆఫీసర్) డాక్టర్ యువ అన్వేష్ బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యువ అన్వేష్ మాట్లాడుతూ గురు పౌర్ణమి అంటే మనకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను, పెద్దలను గౌరవించుకోవడం మాత్రమే కాదని, మన మార్గదర్శకులను అందరినీ గౌరవించుకోవడమే గురు పౌర్ణమి విశిష్టత అన్నారు. సాయిబాబా ఆలయ నిర్వాహకులు సేవాభావంతో కార్మికులకు బట్టలు, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మానవ సేవయే మాధవ సేవ అన్నట్లు ఒక్క భక్తి భావమే కాకుండా సేవా తత్పరతను చాటుకున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పానేటి చెంగల్రాయులు, జవ్వాజి గంగాధర్, జవ్వాజి సురేష్, కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మురళి, వెంకటమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పులివర్తి నానిపై తప్పుడు ఆరోపణ చేయడం తగదు

**- మృతుడు సంజీవ సుబ్రహ్మణ్యం టీడీపీ కార్యకర్తే, - శవ రాజకీయాలు మానుకోవాలని మోహిత్ రెడ్డికి టీడీపీ నేతలు సూచన**



**రామచంద్రపురం- సూర్య వాస్తవం:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పై వైసీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేయడం తగదని టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయల్ చెరువు పేటలో కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు పాల్పడిన సంజీవి సుబ్రహ్మణ్యం తెలుగుదేశం కార్యకర్తైనని పేర్కొన్నారు. మృతుడు సుబ్రహ్మణ్యం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు హరికి దగ్గర బంధువులు అన్నారు. ఇంటి దగ్గర సంజీవ హరి భార్య సంజీవ సునీతకు సంజీవ సుబ్రహ్మణ్యం మధ్య జరిగిన చిన్న వివాదానికి సునీత పోలీసులకు ఫిర్యాదు చేయడం పోలీసులు సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులను పిలిచి మందలించడం గ్రామ పెద్దల సమక్షంలో రాజీ చేయడం జరిగిందన్నారు. దీనిపై మోహిత్ రెడ్డి సోషల్ మీడియా వేదిక ఎమ్మెల్యే అనుచరులు చేసిన అరాచకంకు సుబ్రహ్మణ్యం ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపణ చేయడాని ఆయన ఖండించారు. మోహిత్ రెడ్డి పూర్తిగా సమాచారం తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. శవ రాజకీయాలు, కుట్ర రాజకీయాలు మానుకోవాలని మోహిత్ రెడ్డికి హితువు పలికారు. టిడిపి సీనియర్ నాయకులు మాదాసు మాధవయ్య మాట్లాడుతూ కూటమిలో చిచ్చు పెట్టడానికి మోహిత్ రెడ్డి ఎమ్మెల్యే నాని పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మా టిడిపి కార్యకర్త అయిన సంజీవ సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే ఎప్పుడు పడుతున్నాని అన్ని విధాల ఆదుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గురవయ్య గిరిధర్ యాదవ్, రవి మృతుని బంధువులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**తొట్టంబేడు- సూర్య వాస్తవం:** మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ కొత్త కన్నలి గ్రామంలో ఆది గురువు శ్రీ దత్తాత్రేయ స్వామి వారి మందిర స్థానంలో సద్గురు శ్రీశ్రీ దత్తానంద్ మహారాజ్ ఆధ్వర్యంలో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, దత్త హోమం కార్యక్రమాలు నిర్వహించారు. గురుపాదుకులుకు దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ గురు చరిత్ర పారాయణ, భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అయ్యప్ప స్వామి సేవలో భాగస్వాములు కండి

**- తత్వమసి సమితి విజ్ఞప్తి**



**శ్రీకాళహస్తి – సూర్య వాస్తవం:** శబరిమల అయ్యప్ప స్వామి తత్వమసీ సేవా సమితి నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ పనులు వేగంగా కొనసాగుతున్నాయని సమితి ప్రతినిధులు తెలిపారు. ఆలయ నిర్మాణంలో ఇప్పటికే సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం పనులను మహా కుంభాభిషేకానికి ముందే పూర్తి చేయాల్సి ఉందని వెల్లడించారు. రానున్న ఆగస్టు 26, 27, 28 తేదీల్లో మహా కుంభాభిషేక మహోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. అయితే ప్రస్తుతం నిర్మాణ పనులు చేపడుతున్న కార్మికులకు వేతనాలు చెల్లించడం, మిగిలిన పనులు పూర్తి చేయడం ఆర్థికంగా భారంగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలనే భక్తి భావంతో దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని సమితి సభ్యులు విజ్ఞప్తి చేశారు. మహా కుంభాభిషేకానికి సమయం తక్కువగా ఉన్నందున భక్తులు, దాతలు వీలైనంత త్వరగా విరాళాలు అందించి స్వామివారి సేవలో భాగస్వాములు కావాలని కోరారు.

# పారదర్శక నియామకాలు నచ్చని వైసీపీ

**- డా.జి.దశరథాచారి, డా.యం.ఉమేష్ రావు**



**శ్రీకాళహస్తి – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ మెగా డియస్సీని నిర్వహించి, రాష్ట్ర చరిత్రలోనే అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయ పోస్టులను పారదర్శకంగా నియామకాలు చేపట్టడం వైసిపి నాయకత్వానికి నచ్చక రాద్ధాంతం చేస్తున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు ఆరోపించారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా, నిరుద్యోగ ఉపాధ్యాయులను క్షోభ పెట్టిన జగన్ రెడ్డి, కష్టపడి చదివి టీచర్ ఉద్యోగాలు సాధించుకున్న నిరుద్యోగ యువతను అవమానించే రీతిలో ఫేక్ ఆరోపణలతో పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాదిపాకుల గోపీనాథ్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బూత్ కన్వీనర్ గాజుల భగత్, తిరుపతి పార్లమెంటు నాయకులు సుబ్రహ్మణ్యం, పూల శేఖర్, విజయ, మణి, ఈశ్వరయ్య, శంకరయ్య, రాకేష్, కిరీటి తదితరులు పాల్గొన్నారు.

# మట్కా కేసులో ఇద్దరు అరెస్ట్



**తొట్టంబేడు – సూర్య వాస్తవం:** మట్కా కేసులో పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను తొట్టంబేడు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. తొట్టంబేడు ఎస్ఐ బాలకృష్ణ వివరాల మేరకు మట్కా ,అక్రమ మద్యం కేసులో విశ్వసనీయ సమాచారం రావడంతో ఖాదర్ షరీఫ్,ఎస్ కే.మీర్జా లను అరెస్ట్ చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. విచారణలో నిందితులు మట్కా నిర్వహణలో బుకీలుగా వ్యవహరిస్తూ, మట్కా ద్వారా వచ్చిన డబ్బులను ప్రధాన నిర్వాహకులకు అందజేసినట్లు,అక్రమంగా మద్యం రవాణాలో ప్రధాన నిందితులు అమన్, పద్మనాభంతో కలిసి అక్రమ కార్యకలాపాలు నిర్వహించినట్లు వెల్లడించారు. నిందితులపై గతంలో కూడా శ్రీకాళహస్తి వన్‌టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో మట్కా, అక్రమ మద్యం విక్రయాలు, ఇతర కేసులు నమోదైనట్లు విచారణలో తెలిపారు. నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా మెజిస్ట్రేట్ ఇద్దరికీ 14 రోజుల రిమాండ్ విధిస్తున్నట్లు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గురుపూర్ణిమ వేడుకలు



**శాంతిపురం- సూర్య వాస్తవం:** స్థానిక శ్రీశ్రీశ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో గురుపూర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం, పెద్ద విద్యార్థులకు పాదపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్, చక్రపాణి రెడ్డి, నారాయణ శెట్టి, బాలాజీ, సుబ్రహ్మణ్యం, చొక్కలింగం, కోదండప్ప, వెంకట్ కుమార్, సురేష్ రెడ్డి, రామకృష్ణప్ప, ప్రధాన పురోహితులు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి గురువుల గొప్పతనం, వారి మార్గదర్శకత్వం, జీవితంలో గురువు యొక్క ప్రాముఖ్యత గురించి ప్రేరణాత్మకంగా వివరించారు.కార్యక్రమంలో భాగంగా వైస్ ప్రిన్సిపాల్ పార్థివులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భక్తి గీతాలు, భజనలు నిర్వహించారు. అనంతరం గురుపూర్ణిమ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ టీడీపీలో ప్రజలతో మమేకమైన నేతలు



**కుప్పం- సూర్య వాస్తవం:** కుప్పం పట్టణ పరిధిలోని 12వ వార్డు ఎన్టీఆర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమాన్ని మంగళవారం ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక పార్టీ అధ్యక్షుడు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి పార్టీ తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు స్వీకరిస్తూ పార్టీ మరింత బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ కుప్పం పట్టణ అధ్యక్షుడు నాగభూషణం, స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇంటింటి ప్రచారంలో భాగస్వాములయ్యారు.

## ఆర్ఆర్ యాదవ్‌కు ఎస్పీ సత్కారం




**తిరుపతిప్రెస్‌క్లబ్ - సూర్య వాస్తవం:** తిరుమల నుండి తిరుపతికి వచ్చే మార్గంలో ఏడవ మైలు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఉన్న చిన్న ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఓ దుండగుడు భక్తి మాల ధరించి దొంగతనం చేసిన ఘటనకు సంబంధించి తన దుకాణంలో ఉన్న సిసి ఫుటేజ్ ను పోలీసు శాఖకు అందించి కేసు చేదనకు సహకారం అందించిన రమణ యాదవ్ ( ఆర్ ఆర్ యాదవ్) ను తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు బుధవారం సాలువతో సత్కరించి అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఆంజనేయ స్వామి విగ్రహం దొంగతనంను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తిరుపతి జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తక్కువ వ్యవధిలోనే ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తిరిగి స్వాధీనం చేసుకొని,పునః ప్రతిష్ట చేశారని అన్నారు. సమాజంలో పౌరులుగా ఎంతో బాధ్యతగా రమణ యాదవ్ లాగా కీలకమైన కేసులకు తగిన సహకారం పౌరులు అందించగలిగితే కేసులను త్వరితగతిన చేదించే అవకాశాలు ఉంటాయని,ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని కోరారు.

## రేణిగుంట ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**రేణిగుంట- సూర్య వాస్తవం:** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వస తులు, పరిశుభ్రమైన వాతా వరణం కల్పించేందుకు ప్రభు త్వం కట్టుబడి ఉందని తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంక టేశ్వర్ తెలిపారు. బుధవారం రేణిగుంటలోని ఏపీ రెసిడెన్షి యల్ బాలుర పాఠశాల, హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా తరగతి గదులు, హాస్టల్ గదులు, రక్షిత తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను పరిశీలించారు. హాస్టల్‌లో పనిచేయని లైట్లు, ఫ్యాన్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న యూనిఫాంలు, షూలు సకాలంలో అందుతున్నాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉందనే విషయాలను విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపాల్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కార్వేటినగరం తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

**- జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్**

**- రీ సర్వే, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచన**



**కార్వేటి నగరం- సూర్య వాస్తవం:** రీ-సర్వే, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ కార్వేట నగరం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు ఇస్తూ రీ-సర్వే, రెవెన్యూ అంశాలపై తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రీ-సర్వే పనుల పురోగతి, రెవెన్యూ సంబంధిత సమస్యలు, టీజీఆర్ (౧+=) అంశాలపై అధికారులతో చర్చించి, వాటి సత్వర పరిష్కారానికి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. అనంతరం సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, రికార్డుల నిర్వహణలో పారదర్శకతతో పాటు వేగవంతమైన సేవలు అందించేలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కృష్ణాపురం రిజర్వాయర్ ప్రాంతాన్ని సందర్శించి పర్యాటక అభివృద్ధి అవకాశాల దృష్ట్యా భూముల గుర్తింపునకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం తహసీల్దార్ నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ లోకేష్, రీ-సర్వే డిప్యూటీ తహసీల్దార్ స్వరూపరాణి, మండల సర్వేయర్ మార్తాండయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నర్సింహులు, గ్రామ సర్వేయర్లు, ఈఆర్‌ఓలు (జు=ాం), రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను

# సందర్శించిన ఎంపీడీవో ఏపీ ఆర్ కుమార్



**శాంతిపురం- సూర్య వాస్తవం:** కడపల్లి గ్రామ పంచాయతిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎం.పీ.డీ.వో ఎ.పి.ఆర్.కుమార్ సందర్శించారు. 10 వ తరగతి విద్యార్థులతో పాఠశాల వసతులు, బోధనా పద్ధతులు తల్లికి వందనం పథకం గురించి సంభాషించారు. ఈ సందర్భంగా ఎం.పీ.డీ.వో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరమునకు గాను 9478 మంది లబ్ధిదారులకు రూ.123214000 లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా వారి తల్లుల ఖాతాకు జమ చేయబడినది. వివిధ కారణాల వలన 337 మందిని అనర్హులుగా గుర్తించడమైనది. తల్లికి వందనంకి సంబంధించి చెల్లింపులలో ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని, అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకుని రావాలని తెలియజేసారు. తదుపరి ప్రధానోపాధ్యాయులు పాఠశాల దగ్గరలో ఉన్న బోరులో నీటి సామర్థ్యం తగ్గినందున విద్యార్థులకు త్రాగు నీటి వసతి కల్పించాలని ఎం.పీ.డీ.వో ను కోరారు. దీనిపై స్పందించిన ఎం.పీ.డీ.వో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయబడుతున్నదని, అవసరమైతే అదనపు ట్రిప్ ద్వారా కూడా నీటి సరఫరా చేయబడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేశ్వరి, శాంతీపురం ఏఈ ఆర్డబ్ల్యూఎస్ మనోజ్ఞ, వెల్ఫేర్ అసిస్టెంట్ శశీంద్ర, డిజిటల్ అసిస్టెంట్ భార్గవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ నిర్మాణ పనులకు రైతుల సహకరించాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**



**పాలసముద్రం- సూర్య వాస్తవం:** మండలం పరిధిలో జరుగుతున్న రైల్వే లైన్ నిర్మాణ పనులకు రైతులు సహకరించాలని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రైతులకు విజ్ఞప్తి చేశారు మండల పరిధిలోని ఎస్ ఆర్ ఆర్ కండిగ వద్ద రైల్వే వంతెన నిర్మాణం చేయవలసిన ప్రాంతంలో బుధవారం స్థానిక ఎమ్మార్వో గుర్రప్పతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగిరి రైల్వే స్టేషన్ నుండి దిండి వనం వరకు కొత్త రైల్వే లైన్లు మంజూరయ్యాయని వాటి నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణకు రైతులు సహకరించాలని తెలియజేశారు. రైతులకు తగిన న్యాయం చేసి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు నష్ట పరిహారం చెల్లిస్తామని దీనికి రైతులందరూ సహకరించాలని కోరారు రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే పట్టణాలకు గ్రామాలకు అనుసంధానం పెరిగి గ్రామీణ ప్రాంతాలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయని యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు సరిహద్దు ప్రాంతమైన తమిళనాడు రాష్ట్రంలో భూమిని కోల్పోయిన రైతులకు అధిక మొత్తంలో నష్ట పరిహారం అందిస్తున్నారని అదేవిధంగా తమకు అందించాలని జాయింట్ కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, పాలసముద్రం తహసీల్దార్ గుర్రప్ప, జిల్లా సర్వేయర్ ప్రసాద రావు, విర్వో వెంకటాచలం, సర్వేయర్లు అలీ, ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )